విజయం
అక్షర సమరానికి నాంది..
పేజీలు : 08
ఖమ్మం | భద్రాద్రి | కొత్తగూడెం
ఆదివారం /జులై 16 / 2023
https://vijayamdaily.com





# నిరుపేదల యుద్ధభేరి

- భూదాన్ భూముల్లో గుడిలేసిన 2000 మంది నిరుపేదల
- మహిళలు కర్రలతో పహారా.. తాత్కాలిక ఇండ్లు నిర్మాణం
- రంగంలోకి దిగిన పోలీసులు.. బుల్లెజర్లతో ఇండ్లను కూల్చివేత
- అడ్డుకున్న నిరుపేదలు.. జేసీబీలకు అడ్డుపడిన బాధితులు
- అడ్డుతొలగించి మరీ నిర్మాణాలను కూల్చేసిన పోలీసులు
- పరిశీలించిన పోలీస్ కమీషనర్,అసిస్టెంట్ కలెక్టర్
- ప్రభుత్వ భూములను అక్రమిస్తే కఠిన చర్యలుంటాయంటున్న జిల్లా కలెక్టర్

## వెలుగుమట్లలో హైటెన్షన్

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

ఖమ్మం అర్బన్ మండలంలో వెలుగు మట్ల గ్రామంలో నిరుపేదలు ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నం చేశారు. వివిధ ప్రాంతాలకు చెందిన సుమారు 2000 మంది నిరుపేదలు ఒక్కసారిగా ప్రభుత్వ, ప్రైవేట్, ఎన్ఎస్పీ భూములపై కన్నేశారు.. కొందరి ప్రోత్సహంతో నిరుపేదలందరు ఒక్కసారిగా ఒకే రోజున గుడిసెలేసేందుకు ప్రయత్నం చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో పోడు భూములపై గిరిజనులు ఎలా ఎటాక్ చేస్తారో.. అదే తరహాలో ఒక్కసారిగా మూకుమ్మడిగా 2000 కుటుంబాలు, 4వేలమందికి పైగా జనం తరలివచ్చి వెంచర్లు వేసేందుకు ప్రయత్నం చేశారు. ఎవరికి వారు తమ ప్లాట్ అంటూ బౌండరిలను గీసుకుని తాత్కాలిక గుడిసెలు వేసే ప్రయత్నం చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడకు చేరుకోగా నిరుపేదలకు పోలీసులను అడ్డుకున్నారు..



వివరాలు 02లో..

# సెల్ఫీ విత్ జలయజ్ఞం



- ప్రాజెక్టుల సందర్శనకు భట్టి శ్రీకారం
- మరో యాత్రకు సిద్ధమవుతున్న సీఎల్పీ నేత
- ఈ నెల 25 తర్వాత కాంగ్రెస్ హయాంలో నిర్మించిన ప్రాజెక్టుల సందర్శన కార్యక్రమం
- గత 60 ఏళ్లలో కాంగ్రెస్ ఏం చేసిందో చెప్పడమే ప్రధాన ఎజెండా
- బీఆర్ఎస్ హయాంలో వచ్చిన కొత్త ఆయకట్టును నిగ్గు తేల్చే ప్రయత్నం
- ఇందిరాసాగర్ నుంచి ప్రారంభం.. గోదావరి ప్రాజెక్టుల అనంతరం కృష్ణా ప్రాజెక్టుల వద్దకు

(హైదరాబాద్/ఖమ్మంప్రతినిధి-విజయం న్యూస్)


రాష్ట్రంలోని 17 జిల్లాలు, 36 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని 750 గ్రామాల్లో 109 రోజుల పాటు 1,360 కిలోమీటర్ల పాదయాత్ర చేసిన కాంగ్రెస్ శాసనసభాపక్షం (సీఎల్పీ) నేత మల్లు భట్టి విక్రమార్క త్వరలోనే మరో రాష్ట్ర వ్యాప్త యాత్రకు శ్రీకారం చుట్టనున్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 60 ఏళ్లలో కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందన్న బీఆర్ఎస్, బీజేపీ ప్రశ్నలకు సమాధానమిచ్చే విధంగా 'సెల్ఫీ విత్ జలయజ్ఞం' పేరుతో ఆయన రాష్ట్రంలో

వివరాలు 06లో..

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై బీఆర్ఎస్ దాడులను తిప్పికొట్టాలి

### భట్టి విక్రమార్కకి వివరించిన టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు

(కూసుమంచి-విజయం న్యూస్)



పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ముగించుకుని మొదటి సారిగా గాంధీ భవన్‌కు వచ్చిన సిఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్కను పాలేరు నియోజకవర్గ నాయకులు, టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు మర్యాధపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వారికి బుకేనందించి సన్మానించారు. అనంతరం పాలేరు నియోజకవర్గం, కూసుమంచి మండలం ముత్యాలగూడెం, తిరుమలాయపాలెం మండలం జల్లేపల్లి గ్రామంలో ఇటీవల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై బీఆర్ఎస్ నాయకులు చేసిన దాడులను భట్టి విక్రమార్క దృష్టికి తీసుకువెళ్లారు.

వివరాలు 06లో..

# నిరుపేదల 'యుద్ధ'భేరి

**మొదటి పేజీ తరువాయి..**

మహిళలు అడ్డుగా నిల్చుని పోరు చేశారు. ఒక రకంగా నిరుపేదల యుద్ధభేరిని తలపించింది.. దీంతో ఒక్కసారిగా ఖమ్మం నగరం పరిస్థితి మారింది..పోలీసులకు, నిరుపేదలకు మధ్య వాగ్వాదం జరిగింది.. ఒక్క గంట కాదు.. రెండు గంటలు కాదు.. ఉదయం 8గంటల నుంచి రాత్రి 8గంటల వరకు ఈ పోరు సాగింది.. దీంతో ఆ గ్రామంలో ఒక్కసారిగా పరిస్థితి మారిపోయింది.. క్షణంక్షణం ఉత్కంఠగా మారింది. ఏ క్షణానా ఏం జరుగుతుందో ఎవరికి అర్థం కాలేదు.. అయితే పోలీసులు చాలా సున్నిహితంగా వ్యవహరించడం వల్ల సమస్య సద్దుమణిగిందనే చెప్పాలి. పోలీస్ కమీషనర్ విష్ణు వారియర్ ఆధ్వర్యంలో జరిగిన చర్చల్లో నిరుపేదలకు కొంత వెనకడుగు వేయాల్సి వచ్చింది..ఉదయం నుంచి జరిగిన పోరులో అక్రమణదారులు వెనుదిరగాల్సి వచ్చింది.. పోలీసులదే పై చేయ్యి అయ్యింది.. అధికారులు దగ్గరుండి అక్రమణదారులు వేసిన తాత్కాలిక గుడిసెలను జేసీబీలతో, బుల్డోజర్లతో తొలగించారు. ఫలితంగా నిరుపేదల స్వంతంగా ఖర్చు చేసి వేసిన రేకులు, సిమెంట్ స్థంబాలు ధ్వంసమైయ్యాయి.. కొందరు వేసిన తప్పుడు ప్రయత్నాలకు నిరుపేదలకు బలైయ్యారనే చెప్పాలి.. అసలేం జరిగింది..? ఎందుకు ఇంత మంది ఒక్కసారిగా ప్రభుత్వభూమిపై కన్నేశారు..? మరింత వివరాలు దిగువన చూద్దాం.

### భూదాన్ భూమిలో పట్టాలున్నాయంటూ..?

ఖమ్మం నగరానికి అనుకుని ఉన్న ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల గ్రామంలో కొత్తకలెక్టరేట్ సమీపంలోని ఈనాడు కార్యాలయం వెనకవైపున ప్రభుత్వ భూమి ఉంది. అక్కడే కొంత ఎన్ఎస్పీ భూమి కూడా ఉంది. 2014లో నాటి ప్రభుత్వం భూదాన్ భూములంటూ నామకరణం చేసి నిరుపేదలకు పంచేప్రయత్నం చేసింది. వెలుగుమట్ల రెవెన్యూ గ్రామంపరిధిలోని 147,148,149 సర్వే నంబర్లలో దాదాపు 62 ఏకరాల 7 గంటల భూదాన్ బోర్డ్ భూమి ఉంది. 2014లో ఆ భూమికి ప్రభుత్వం ప్రొసీడింగ్ ఇచ్చింది. కాగా ఖమ్మం నగరంలో నివాసం ఉంటున్న నిరుపేదలతో పాటు ఖమ్మం అర్బన్, రఘునాథపాలెం, ఖమ్మం రూరల్, కొణిజర్ల మండలాలకు చెందిన నిరుపేదలు నవోదయ కాలనీలో నివాసం ఉండేవారు. వారందరికి ఆనాటి ప్రభుత్వం పట్టాలిచ్చేందుకు ప్రయత్నం చేయగా, మొత్తం 2000 మంది భూధాన్ భూమి కోసం దరఖాస్తు చేసుకున్నారు. అందులో సుమారు 400 మందికి ప్రొసీడింగ్స్ ఇచ్చారు. ఇంకా దాదాపు 1600 మంది కి భూధాన్ భూమిలో ఇళ్ళ స్థలం ఇవ్వలేదు. ప్రొసిడింగ్స్ ఇచ్చిన



వారిలో చాలా మంది ఇండ్లు నిర్మాణం చేసుకుని నివాసం ఉంటున్నారు. కొంత మంది ఆ భూమిని విక్రయించుకున్నారు. అయితే 2014లో భూదాన్ బోర్డ్ వారికి దరఖాస్తు చేసుకున్న నవోదయ కాలనీకి చెందిన నిరుపేదలు పట్టాలు రావాల్సిన బాధితులు అప్పటి నుండి ఎన్నో సార్లు అధికారుల చుట్టూ, మంత్రుల చుట్టు, ఎమ్మెల్యేల చుట్టూ తిరిగి దరఖాస్తు చేసుకున్న పట్టించుకోలేదని కాలనీవాసులు చెబుతున్నారు. ఎన్నో ఎళ్ల నుంచి వేచి చూస్తున్నామని, అయిన ఏ ప్రభుత్వం కూడా మాపై కరుణ చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### మూకుమ్మడిగా భూమిపైకి వచ్చిన నిరుపేదలు

ఖమ్మం శివారు వెలుమట్ల గ్రామంలో భూదాన్ భూములను అక్రమించుకునేందుకు సుమారు 2000కుటుంబాల ప్రజలు ప్లాన్ చేశారు. ఎన్ని రోజుల నుంచి ఈ ప్రక్రీయ జరుగుతుందో తెలియదు కానీ ఒక్కసారిగా శనివారం మూకుమ్మడిగా పక్కాప్లాన్ ప్రకారం భూమిపైకి వచ్చేశారు. ఆటోలలో రేకులతో, స్థంబాలతో వచ్చిన నిరుపేదలు గంటల వ్యవధిలోనే తాత్కాలిక ఇండ్లను నిర్మించుకున్నారు. ప్రభుత్వ భూమితో పాటు ప్రైవేట్ భూముల్లో కూడా వెంచర్లను తయారు చేసుకున్నారు. చీరముక్కలతో, తాడ్లతో, కర్రలతో సుమారు 100 నుంచి 150 గజాలు వచ్చే విధంగా ప్లాట్లను తయారు చేసుకుని తాత్కాలికంగా ఇండ్లను నిర్మాణం చేసుకున్నారు. ఇంత మంది ఒక్కరోజు ఎలా



వచ్చారు, ఎవరు వీరిని నడిపించారో ఎవరికి అర్థం కాలేదు. కానీ ఒక్కసారిగా గుంపులుగుంపులుగా వచ్చి ఈ భూమిపై చొరబడి అక్రమించుకునే ప్రయత్నం చేశారు.

### మహిళలే వాలంటీర్లుగా మారి కాపల

భూమిని అక్రమించుకుంటున్నారనే సమాచారం అందుకున్న ఖమ్మం నగర, అర్బన్ పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. అక్రమణదారుల వద్దకు వెళ్లే ప్రయత్నం చేయగా, పోలీసులు వస్తున్నారనే సమాచారం అందుకున్న అక్రమణదారులు, మహిళలు రోడ్డుపైకి వచ్చి అడ్డుకున్నారు. మహిళలే వాలంటీర్లుగా మారి కర్రలతో రోడ్డుపై బేటాయించారు. పోలీసులను లోపలకు వెళ్లకుండా అడ్డుకున్నారు. దీంతో వెలుగుమట్ల గ్రామంలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. పోలీసులు లోపలకు వెళ్లే ప్రయత్నం చేయగా, మహిళలు రోడ్డుకు అడ్డంగా పడుకోవడంతో చేసిది లేక పోలీసులు వెనకడుగు వేశారు.. సుమారు నాలుగు గంటల పాటు అక్కడ పోలీసులకు, మహిళలకు మధ్య వాగ్వాదం జరిగింది. అయితే ప్రైవేట్ భూమిని అక్రమించుకున్నారని తెలుసుకున్న భూమి యజమానులు అక్కడికి చేరుకోని ఈ భూమి మాది, మాకు రిజిస్ట్రేషన్ అయ్యిందని చెప్పినప్పటికి అక్రమణదారులు వెనక్కి తగ్గలేదు. ఒకానోక దశలో పట్టాదారులను బెదిరించారు. చాలా మంది పట్టాదారులు కంటతడి పెట్టారు.. భుదాన్ భూములలో గుడిసెలు వేసిన పేదలకు పోలీసు వారి హెచ్చరించారు. వెంటనే ఇక్కడ నుంచి ఖాళీ చేయకపోతే తీవ్రమైన చర్యలు తీసుకుంటామని మైక్ ద్వారా హెచ్చరించారు. భూదాన్ ముసుగులో సంఘ విద్రోహ శక్తులు మిమ్మల్ని ప్రేరేపిస్తున్నారని తెలిపారు. వారి మాటలు విని మీరు ఇక్కడికి వచ్చారని, వెంటనే ఇక్కడి నుంచి ఖాళీ చేయాలని హెచ్చరించిన పోలీసులు, చర్యలు తీసుకునేందుకు సమయం తీసుకున్నారు.

### అధికారుల రాకతో

వెలుగుమట్ల గ్రామంలో ప్రభుత్వ, ప్రైవేట్ భూములను అక్రమించుకున్నారనే సమాచారంతో ఖమ్మం నగర పోలీస్ కమీషనర్ విష్ణుఎస్.వారియర్, అడిషనల్ సీపీ బోస్, ఏసీపీలు, సీఐలు, ఎస్ఐలు, సుమారు 1000 మంది పోలీస్ సిబ్బంది అక్కడికి చేరుకోగా, అదనపు కలెక్టర్ మధుసూదన్, తహసీల్దార్ ఎం.శైలజ, మున్సిపల్ అసి[illegible]ర్ మల్లేశ్వరి అక్కడకు వచ్చారు. అక్రమణదారులతో మాట్లాడే ప్రయత్నం చేశారు. సర్వే రిపోర్టలను పరిశీలించారు. అధికారులను సీపీ విష్ణు ఎస్.వారియర్, అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. భూదాన్ పట్టాలున్నవారికి న్యాయం చేసే ప్రయత్నం చేస్తామని, లేని వారు కోర్టుకు వెళ్లి పట్టాలు తెచ్చుకోవాలని సీపీ విష్ణు ఎస్.వారియర్ నిరుపేదలకు సూచించారు. ఎలాంటి పట్టాలు లేకుండా భూమిపైకి రావోద్దని, అక్రమించారనే నేపంతో కేసులు పెట్టడం వల్ల పేద ప్రజలు జైలుకు వెళ్లడం జరుగుతుందని, అది మాకు ఇష్టం లేదని సీపీ, అడిషనల్ సీపీ చెప్పారు. అయినప్పటికి అక్రమణదారులు వెనకడుగు వేయలేదు. కాగా పోలీసులు భారీగా అక్కడకు చేరుకోవడంతో పాటు జేసీబీలు, డోజర్లతో అక్రమణదారులు వేసిన తాత్కాలిక గుడిసెలను తొలగించే ప్రయత్నం




చేశారు. దీంతో మహిళలు అడ్డుకున్నారు. జేసీబీలకు అడ్డుపడ్డారు. కర్రలతో ముందు కుర్చున్నారు. పరిస్థితిని గమనించిన పోలీసులు రెండుగంటల పాటు వేచి చూశారు. ఆ తరువాత రంగంలోకి దిగి ముఖ్యమైన వ్యక్తులను అరెస్టు చేసి ఖమ్మం అర్బన్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. దీంతో అక్రమణదారులు భయపడి వెనక్కి తగ్గారు. ఇదే అదునుగా భావించిన పోలీసులు అక్రమణ ప్రాంతాన్ని చుట్టుముట్టేసి జేసీబీలతో పూర్తిగా అక్రమించుకున్న ప్రాంతాన్ని ఖాళీ చేశారు. గుడిసెలను, రేకుల షెడ్లను తొలగించారు.

### మంత్రి, సీఎంపై మండిపడిన నిరుపేదలు

2014 నుంచి పట్టాలివ్వాలని నిరుపేదలు తిరుగుతున్న ఎవరు పట్టించుకోవడం లేదని, నవోదయ కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. అక్కడ మమ్మల్ని తరిమేయడంతో గ్రామాలను పట్టుకుని వెళ్లిపోయామని, కొందరు సాగర్ కాలువపై గుడిసెలేసుకుని ఉంటున్నామని, అక్కడ దోమలకు అంటువ్యాధులు వచ్చి చాలా ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. మాపై ప్రభుత్వాలకు కరుణ లేదని, కనీసం కనికరం చూపడం లేదని, మంత్రి పువ్వాడ అజయ్, సీఎం కేసీఆర్ మాకు పట్టాలిస్తామని ఎన్నికల ముందు మాటిచ్చారని అన్నారు. కానీ ఎన్నికలు అయిపోయి 10ఏళ్లు కావస్తున్న పట్టాలివ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సారి ఓట్లకు వచ్చినప్పుడు చెబుతామని మండిపడ్డారు.

### భూదాన్ భూములను అక్రమిస్తే సహించేది లేదు : కలెక్టర్

ఖమ్మం అర్బన్ మండలంలోని వెలుగుమట్ల భూదాన్ భూముల ఆక్రమణలు సహించేది లేదని, కఠినచర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. వెలుగుమట్ల లో సర్వే నెంబర్ 147, 148, 149 లలో భూదాన్ భూములు ఉన్నట్లు ఆయన అన్నారు. ఒకరిద్దరు దళారులు అమాయక పేద ప్రజల నుండి డబ్బులు వసూలు చేసి, వారిని భూదాన్, పరిసర పట్టా భూముల ఆక్రమణకు ఉసిగోల్పుతున్నట్లు, వారిని మోసం చేస్తున్నట్లు కలెక్టర్ అన్నారు. దళారులు ఒక్కొక్కరి నుండి రూ. 40 వేల నుండి లక్ష రూపాయల వరకు వసూలు చేస్తున్నట్టు తమ దృష్టికి వచ్చిందని ఆయన అన్నారు. ఖమ్మం నుండే కాక సూర్యాపేట, తల్లాడ తదితర ప్రాంతాలకు చెందిన ప్రజలచే భూ ఆక్రమణలు చేయిస్తున్నట్లు ఆయన తెలిపారు. శనివారం భూ ఆక్రమణ చేసి, 300 షెడ్లు వేయగా, అన్నింటిని కూల్చివేసినట్లు ఆయన తెలిపారు. ప్రజలెవ్వరు దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని, భూ ఆక్రమణలపై కఠిన చర్యలు వుంటాయని, భూ ఆక్రమణదారులు, ప్రోత్సహించిన వారిపై భూ ఆక్రమణ, క్రిమినల్ కేసులతో పాటు పిడి యాక్ట్ నమోదు చేస్తామని కలెక్టర్ ఆ ప్రకటనలో హెచ్చరించారు.



# బోనమెత్తిన స్మార్ట్ కిడ్జ్ చిన్నారులు

**- బోనాలతో కనువిందు చేసిన చిన్నారులు, మహిళా టీచర్లు**
**- పోతురాజు విన్యాసాలతో నేత్రపర్వంగా బోనాల ఊరేగింపు**







ఖమ్మం, జూలై 15(విజయంన్యూస్)

బోనాలతో, పోతురాజుల విన్యాసాలతో స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాల చిన్నారులు శనివారం కనువిందు చేశారు. తెలంగాణ సంస్కృతిలో ప్రధాన ఘట్టమైన బోనాల వేడుకను స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో నేత్రపర్వంగా నిర్వహించారు. సాంప్రదాయ దుస్తుల్లో చిన్నారులు తమ తమ గృహాలనుంచి సాంప్రదాయబద్ధంగా అలంకరించిన బోనాలను స్మార్ట్ కిడ్జ్ పాఠశాలకు తీసుకొని వచ్చారు. పాఠశాలలో బోనాలకు సాంప్రదాయకరంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బోనాలను నెత్తిన పెట్టుకున్న చిన్నారులు, మహిళా టీచర్లు నగరపుర వీధుల్లో బోనాల ఊరేగింపు నిర్వహిం చారు. పోతురాజు విన్యాసాలు , డప్పు దరువులతో ఈ ఊరేగింపు నేత్ర పర్వంగా జరిగింది. చిన్నారులతోపాటు పాఠశాల డైరెక్టర్ చింత నిప్పు సుకన్య, పాఠశాల ప్రిన్సిపల్ రాణి, మహిళా టీచర్లు బోనా లతో ఈ ఊరేగింపులో భాగస్వాములయ్యారు. సమీ పంలోని దేవాలయంలో బోనాలతో మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండె ంట్ చింత నిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ ప్రపంచంలోనే తెలంగాణ బోనాల వేడుకలకు ప్రత్యేక స్థానం ఉందని తెలిపారు. తరతరాలుగా మన తెలంగాణలో బోనాల వేడుకలు ప్రాచీన కాలం నుంచి ఇంటింటా నిర్వహించటం జరుగు తుందన్నారు. మన సంస్కృతి సాంప్రదా యాలకు బోనాల సంబరాలు ప్రతికలుగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. బోనాల సంబరాల ప్రాధాన్యతను తెలియజేయ డానికి తమ పాఠశాలలో బోనాల ఉత్స వాన్ని నిర్వహించామన్నారు. అన్ని మతాల, సాంప్రదాయాల విశిష్టతను తమ పాఠ శాలలో విద్యార్థులకు తెలియజేసేలా ప్రత్యేక కార్యక్ర మాలు జరుపుతున్నామని కృష్ణ చైతన్య తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్ రాణి, మహిళా టీచర్లు, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

# తునికాకు బోనస్‌ను వెంటనే చెల్లించాలి



## సిపిఎం పార్టీ డిమాండ్

**ములుగు/నూగురు వెంకటాపురం/జూలై 15(విజయం న్యూస్):**

ఎనిమిది ఏండ్లుగా పెండింగులో ఉన్న తునికాకు బోనస్‌లను తక్షణమే చెల్లించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి, జిల్లా సభ్యుడు గ్యానం వాసు అన్నారు. ఆ పార్టీ ఆధ్వర్యంలో వెంకటాపురం అటవీ శాఖ కార్యాలయం ఎదుట శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి, వాసు సంయుక్తంగా మాట్లాడారు. దశాబ్ద కాలం కావస్తున్న తునికాకు బోనస్ చెల్లించడంలో జాప్యం ఏంటని ఎఫ్ ఆర్ ఓ రాజమౌళిని ప్రశ్నించారు. పార్టీ పోరాటాల ఫలితంగా నిధులు విడుదలైనప్పటికీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. ఆదివాసులకు ప్రత్యామ్నాయ పంటగా తునికాకు సేకరణ చేసినప్పటికీ అధికారుల వైఖరితో నిరాశే మిగులుతుందని మండిపడ్డారు. ప్రభుత్వం తునికాకు కార్మికులను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. మండలంలో మూడు వేల మంది తునికాకు కార్మికులకు సుమారు మూడు కోట్ల రూపాయలు రావాల్సి ఉందన్నారు. తక్షణమే కార్మికులందరికీ బోనస్ అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎఫ్ఆర్ఓకి అందజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గం కో కన్వీనర్ కారం పుల్లయ్య, మండల కార్యదర్శి కుమ్మరి శీను, కమిటీ సభ్యులు గుండమల్ల ప్రసాదు, పర్శిక రాంబాబు, కట్ల నరసింహాచారి, తోట నాగేశ్వరరావు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సంజీవ్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# దయానంద్‌ని కలిసిన తల్లాడ మండల యువత

**తల్లాడ జూలై15 (విజయం న్యూస్)**

తల్లాడ మండల పరిధిలోని పాత మిట్టపల్లి నూతనకల్ గ్రామ పంచాయతీ యువత శనివారం సత్తుపల్లిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ మట్టా దయానంద్‌ని వారి వ్యక్తిగత పార్టీ కార్యాలయంలో కలుసుకున్నారు. యువత దయానంద్‌తో మాట్లాడతూ మా యువత అంతా మీతోనే ఉంటామని, మీ గెలుపుకు సహకరిస్తామని దయానంద్‌కి తెలియజేశారు. అనంతరం యువకులు దయానంద్‌ని శాలువాతో సత్కరించారు. అనంతరం దయానంద్ వారితో కొద్దిసేపు ముచ్చటించారు.





# జన్మదినం సందర్భంగా విద్యాసామాగ్రి పంపిణీ..

**ములుగు/నూగురు వెంకటాపురం/జూలై 15(విజయం న్యూస్)**

సాయి మెస్ ప్రొప్రైటర్ శాఖమూడి రంజిత్ కుమార్ తనయుడు భార్గవ్ సాయి పుట్టినరోజు సందర్భంగా సుడిబాక పాఠశాలలోని విద్యార్థులకు విద్యాసామాగ్రిని శనివారం అందజేశారు. చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో భార్గవ్ సాయి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా నిరుపేద విద్యార్థిని, విద్యార్థులకు అవసరమైన పరీక్ష పాడ్స్, పలకలు, పుస్తకాలు, స్కేళ్లు, పెన్సిల్లను ప్రధానోపాధ్యాయుడు సవలం పుల్లారావు, స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు సాయి ప్రకాష్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాట్లాడారు. పిన్న వయసు నుండే సేవ గుణం అలవర్చే విధంగా తల్లిదండ్రులు శ్రద్ధ వహించడం అభినందనీయం అన్నారు. సేవా సంస్థ ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయురాలు సుమతి, షేక్ సన్నీ, మనోజ్ కుమార్, సంస్థ ఉపాధ్యక్షుడు సాయి తేజ, తదితరులు పాల్గొన్నారు.

# చట్ట విరుద్ధంగా ప్రజా అభిప్రాయ సేకరణ

- కాలుష్య నియంత్రణ మండలి ఐటీసీకి వత్తాసు
- కాలుష్యం అన్ని కులాలకు ఫలాలు మూడు కులాలకు
- ప్రశ్నించే వారిని అరెస్టు చేయడం దారుణం
- జాయింట్ కలెక్టర్ పై చర్యలు తీసుకోవాలి

**బూర్గంపహాడ్, జూలై 15(విజయం న్యూస్)**

ఐటిసి పిఎస్పిడి ఎనిమిదవ యూనిట్ ఏర్పాటు చేయుటకు కాలుష్య నియంత్రణ మండలి ఏర్పాటుచేసిన ప్రజా అభిప్రాయ సేకరణ చట్ట విరుద్ధమని దళిత సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ముద్దా పిచ్చయ్య అన్నారు. భూర్గంపాడులో జరిగిన సమావేశంలో ముద్దా పిచ్చయ్య మాట్లాడుతూ సారపాక గ్రామపంచాయతీ కార్యాలయంలో జరగవలసిన ప్రజాభిప్రాయ సేకరణ ఐటిసి కంపీని పరిధిలో పెట్టడం సమంజసం కాదు. అందులోనూ పెసా గ్రామసభ నిర్వహించకుండా ప్రజా అభిప్రాయ సేకరణ ఏవిధంగా సేకరిస్తారు అని ప్రశ్నించారు. కంపెనీకి అనుకూలంగా ఉన్న వారితో మాట్లాడిస్తే సరిపోతుందా? అదేవిధంగా ప్రజాభిప్రాయ సేకరణకు వచ్చేందుకు సిద్ధపడిన బీఎస్పీ నాయకులను, మాజీ సర్పంచ్ చందు నాయక్ ను అరెస్టు చేయడం దారుణం దీనిని దళిత సంక్షేమ సంఘం తీవ్రంగా ఖండిస్తోంది. అదేవిధంగా ఏడో యూనిట్ ప్రారంభించే ముందు కాలుష్య నియంత్రణ మండలి 2011 వ సంవత్సరంలో కాన్సెంటు ఎస్టాబ్లిష్మెంట్ ఆర్డర్లో 16 నిబంధన ప్రకారం కంపెనీ 289 ఎకరాల గ్రీన్ బెల్ట్ ఏర్పాటు చేయాలని, చెయ్యకపోతే నిబంధన 25 ప్రకారం ఏడో యూనిట్ ను రద్దు చేస్తామని చెప్పడం జరిగింది. అదేవిధంగా కాన్సెంట్ అథారిటీ ఆథరైజేషన్ ఆర్డర్ ప్రకారం 2013 సంవత్సరంలో నిబంధన 14 ప్రకారం 289 ఎకరాల గ్రీన్ బెల్ట్ ఏర్పాటు చేయకపోతే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని కాలుష్య నియంత్రణ మండలి చెప్పటం జరిగింది. ఏడో యూనిట్ కు సంబంధించి కాలుష్య నియంత్రణ మండలి విధించిన నిబంధనలు ఎక్కడా కూడా ఐటీసీ కంపెనీ పాటించలేదు, 289 ఎకరాలు గ్రీన్ బెల్ట్ ఏర్పాటు చేయలేదు. అదేవిధంగా కాలుష్య నియంత్రణ మండలి అప్పిలేట్ అథారిటీ ఐటీసీ కంపెనీ నియమ నిబంధనలు పాటించకుండా, గ్రీన్ బెల్ట్ ఏర్పాటు చేయకుండా వాయు కాలుష్యం, నీటి కాలుష్యానికి కారణమైంది, కాబట్టి తక్షణమే కంపెనీ మూసివేయాలని జడ్జిమెంట్ ఇవ్వటం జరిగింది. ఏడవ యూనిట్ విషయంలో అన్ని నిబంధనలు ఉల్లంగించినా కాని ఇప్పటికీ కూడా కాలుష్య నియంత్రణ మండలి ఐటీసీ కంపెనీకి వత్తాసు పలకడం చాలా దారుణం. 2011 వ సంవత్సరంలో స్వయంగా ఐటిసి కంపెనీ వారే ఏడవ యూనిట్ విషయంలో ఎన్విరాన్మెంటు ఇంపాక్ అసెస్మెంట్ నివేదిక ప్రకారం కంపెనీ లోపట 50 మీటర్ నుంచి 100 మీటర్లు గ్రీన్ బెల్ట్ ఏర్పాటు చేస్తామని వాగ్దానం ఇవ్వడం జరిగింది. అది కూడా ఇప్పటివరకు ఐటీసీ కంపెనీ నెరవేర్చలేదు. అదేవిధంగా ఐటీసీ కంపెనీ లోపల 125 ఎకరాలు బయట 165 ఎకరాల గ్రీన్ బెల్ట్ ను ఏర్పాటు చేస్తామని కాలుష్య నియంత్రణ మండలికి తెలపడం జరిగింది. కానీ ఇంతవరకు ఒక్క ఎకరంలో కూడా గ్రీన్ బెల్ట్ ఏర్పాటు చేయలేదు. అన్ని విధాలుగా ఐటిసి కంపెనీ ఏడవ యూనిట్ విషయంలో అన్ని రకాలుగా ఉల్లంఘునకు పాల్పడింది, అలాంటప్పుడు ఎనిమిదో యునిట్ కు ఏ విధంగా ఏర్పాటు చేస్తారు, ఎనిమిదో యూనిట్ ప్రారంభించాలని కాలుష్య నియంత్రణ మండలి ఏ విధంగా ప్రజాభిప్రాయన సేకరణ చేస్తుందని అన్నారు.ఐటీసీ కంపెనీ కాలుష్య ప్రభావిత ప్రాంతాల్లో ఏవిధంగా కాలుష్యం జరుగుతుందో కాలుష్య నియంత్రణ మండలికి కనపడటం లేదా? ఐటీసీ కంపెనీ వలన కాలుష్యం వలన అన్ని కులాల వాళ్ళు ప్రభావితం అవుతుంటే, ఐటీసీ కంపెనీ ఫలాలు మాత్రం మూడు కులాలే అనుభవిస్తున్నాయి. ఇది ఎంతవరకు సమంజసం అన్ని కులాలకు సమాన అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ఐటిసి కంపెనీకి ఉంది. అదేవిధంగా నిన్న జరిగిన ప్రజా అభిప్రాయ సేకరణలో ప్రభుత్వ అధికారిగా వచ్చిన జాయింట్ కలెక్టర్ గారు ఒక ప్రభుత్వ అధికారిగా వ్యవహరించకుండా ప్రైవేట్ కంపెనీకి వత్తాసు పలుకుతూ, ప్రైవేటు కంపెనీ యొక్క సేవా కార్యక్రమలను పొగడటం ఎంతవరకు సమంజసం. కంపెనీల చట్టాల ప్రకారం కంపెనీలు సేవా కార్యక్రమాలు చేయాల్సిన బాధ్యత కంపెనీలకు ఉంటుంది. అటువంటి ప్రత్యేకంగా ఒక ప్రభుత్వ అధికారి ఒక ప్రైవేటు కంపెనీ పొగడటం ఇది చట్ట విరుద్ధం. తక్షణం కలెక్టర్ స్పందించి జాయింట్ కలెక్టర్ పై చర్యలు తీసుకోవాలి. ఏడవ యునిట్ విషయంలో అన్ని రకాలుగా ఐటిసి కంపెనీ ఉల్లంఘునకు పాల్పడింది కాబట్టి ఎనిమిదవ యూనిట్ పెట్టడానికి అర్హత లేదు. కావున ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎనిమిదో యూనిట్ కి జరిగిన ప్రజా అభిప్రాయ సేకరణను రద్దుచేసి, ఐటీసీ కంపెనీ పై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాం. ఐ టి సి కంపెనీ పై అధికారులు చర్యలు తీసుకోకపోతే దళిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో న్యాయపోరాటం చేస్తామని ఈ సందర్భంగా తెలియపరుస్తున్నాం. ఈ సమావేశంలో దళిత సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి తగరం రాంబాబు, రాష్ట్ర కార్యదర్శి కొలకపోగు ధర్మరాజు, దళిత సంక్షేమ సంఘం సోషల్ మీడియా కోఆర్డినేటర్ కంటే కేశవ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జిపి కార్మికుల డిమాండ్లను వెంటనే నెరవేర్చాలి: బీపీ నాయక్

**తల్లాడ జులై 15 (విజయం న్యూస్)**



నియోజకవర్గంలోని ఏన్కూరు వైరా మండల కార్యాలయం వద్ద గత పది రోజులుగా సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బందిని, కార్మికుల శిబిరాన్ని సందర్శించిన భారతీయ జనతా పార్టీ నాయకులు. సమ్మె చేస్తున్న పంచాయతీ సిబ్బంది చేపట్టిన వంటావార్పు కార్యక్రమంలో కార్మికులతో కలిసి నిరసనను తెలియజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ బీపీ నాయక్ వైరా అసెంబ్లీ కన్వీనర్ నెల్లూరి కోటేశ్వరరావు,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొవ్వూరి నాగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ ఇతర ముఖ్య నాయకులు మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో ప్రతి రోజు బ్రతుకు కోసం, ఆత్మగౌరవం కోసం కొట్లాట జరుగుతూనే ఉందని. అమరవీరుల ఆకాంక్షలు నెరవేరలేదని, ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని అవినీతి ఊబిలో దింపారని, దశాబ్ది ఉత్సవాల పేరిట ప్రజాధనాన్ని లూటీ చేస్తూ ఉద్యోగస్తులకు కార్మికులకు సరైన జీతాలు ఇవ్వకుండా నరకయాతన చూపిస్తున్నారన్నారని, పల్లెలను పట్టణాలను ప్రతిరోజు శుభ్రం చేసే గ్రామపంచాయతీ సిబ్బందుల పట్ల వారి డిమాండ్ల పట్టించుకోకుండా ఈ గుడ్డి ప్రభుత్వం కక్ష సాధింపుతో నిరంకుశ ధోరణి అవలంబిస్తుందని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నల్లమోతు రమేష్, కోసూరి గోపాలకృష్ణ, ఏలే భద్రయ్య, జిల్లా నాయకులు నరుకుల వెంకటేశ్వరరావు, నల్లగట్టు ప్రవీణ్, దుద్దుకూరి కార్తీక్, మండలాల ప్రధాన కార్యదర్శిలు వెంకటకృష్ణ, దోసపాటి కళ్యాణ్, గుగులోతు శశికిరణ్, ఈసం రమేష్, దిలీప్ ఆర్య, కంకణాల రాంబాబు, శాఖమూడి నాగేశ్వరరావు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



## అంజనిని సన్మానించిన జాతీయ యువజన కాంగ్రెస్ ఇంచార్జీ కృష్ణ

**(నేలకొండపల్లి-విజయం న్యూస్)**

గాంధీ భవన్ లో యువజన కాంగ్రెస్ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర సిఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ఆదిలాబాద్ జిల్లా పిప్పిరి గ్రామం నుంచి ప్రారంభమై ఖమ్మం జిల్లా ముగింపు సభ వరకు 1364 కిలో మీటర్ల పాదయాత్రలో పాల్గొన్న సందర్భంగా ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని ని యువజన కాంగ్రెస్ జాతీయ ఇంచార్జ్ కృష్ణ అలివేరు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యువజన కాంగ్రెస్ ఇంచార్జ్ సురభి, యువజన కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షురాలు సాగరిక ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ఇంచార్జి నాగిరెడ్డి సందీప్ రెడ్డి, ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు యడ్లపల్లి సంతోష్, వైరా నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అశోక్, మధిర నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు నవీన్ రెడ్డి, పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ తదితరులు పాల్గొన్నారు..



## వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే

**ఏన్కూరు జులై 15(విజయం న్యూస్)**

తిరుపతిలోని వెంకటేశ్వర స్వామిని శనివారం వైరా ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ దర్శించుకున్నారు. నియోజకవర్గ ప్రజలందరూ, సుఖ సంతోషాలతో ఉండాలని, అష్ట ఐశ్వర్యారాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని వెంకటేశ్వర స్వామిని వేడుకున్నారు. ఎమ్మెల్యే వెంట భుక్యా నరసింహారావు, బాధావత్ నరేష్, బాదావత్ రమేష్ తదితరులు ఉన్నారు

## పువ్వాడ ఫౌండేషన్ అధ్వర్యంలో హెల్త్ కార్డ్స్ పంపిణి..

**(ఖమ్మం-విజయం న్యూస్)**

ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెం మండల చర్చ్ పాస్టర్స్ కు రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హామీ మేరకు మమత ఆసుపత్రిలో ఉచిత వైద్యం నిమిత్తం 85 మంది చర్చ్ పాస్టర్ కు హెల్త్ కార్డ్స ను శనివారం వీడీవోస్ కాలనీ క్యాంపు కార్యాలయంలో పంపిణి చేశారు. ఆయా హెల్త్ కార్డ్స్ ను సుడా చైర్మన్ విజయ్ కుమార్, మంత్రి పీఏ రవి కిరణ్, మండల నాయకులు మందడపు నర్సింహరావు, రఘునాథపాలెం మండల పాస్టర్ కమిటీ చైర్మన్ మంద సంజీవరావు తదితరులు పంపిణి చేశారు.మమత ఆసుపత్రిలో పాస్టర్స్ కు ఉచిత వైద్య సేవలు అందించాలని ఇటీవలే పాస్టర్స్ కలిసి చేసిన విజ్ఞప్తి మేరకు స్పందించిన మంత్రి పువ్వాడ అందుకు అంగీకరించి మమత ఆసుపత్రిలో ఉచిత వైద్యం కోసం హెల్త్ కార్డ్స్ ను మంజూరు చేశారని వారు పేర్కొన్నారు. ప్రస్తుతం వైద్యం అత్యంత ఖరీదు అయిందని, సామాన్యులు ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లి చికిత్సలు చేసుకునే పరిస్థితి లేదని పాస్టర్స్ తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. తమ విజ్ఞప్తిని సానుకూలంగా స్పందించి మమత ఆసుపత్రిలో ఉచిత వైద్యం అందించేందుకు ముందుకు వచ్చిన పువ్వాడ ఫౌండేషన్, ఆసుపత్రి చైర్మన్, రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కి పాస్టర్స్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ జాన్ కాంతారావు, రత్నం, తిమోతి, ఇమ్మనియల్, లాజర్, సామియేలు తదితరులు ఉన్నారు.

# రైతులను మోసం చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం

- మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కటిక కిరణ్ కుమార్
- రేవంత్ రెడ్డి పై సండ్ర ఆరోపణలను ఖండిస్తున్నాం
- రైతుల రుణమాఫీ కోసం ఎమ్మెల్యే ధర్నా చేయాలి
- తప్పుడు ఆరోపణలతో రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారు

**తల్లాడ జులై 15 (విజయం న్యూస్)**

బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను తప్పుదోవ పరిచే విధంగా అధ్యక్షులు రేవంత్ రెడ్డి మాటలను వక్రీకరిస్తూ రైతులను ఎంతకాలం మోసం చేస్తారు. రైతులకు 24 గంటల కరెంటు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే. పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పై అసత్య ప్రచారం చేస్తున్న సండ్ర వ్యాఖ్యలను ఖండించాలని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కటికి కిరణ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ యూత్ కమిటీ పిలుపునిచ్చారు. ప్రజలు ప్రజాసామికులు ఆలోచించాలని వారన్నారు శనివారం వారు మీడియా మిత్రులతో మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల పక్షాన ఉన్నట్టు మీరు చెప్పుకోవడం తప్ప రైతులకు మీరేమీ చేసింది లేదని వారు ఆరోపించారు. మీరు ఇప్పుడు రైతులకు 12 గంటలు మాత్రమే కరెంటు ఇస్తూ 24 గంటలు కరెంటు ఇస్తున్నామని చెప్పగానే ప్రజలు నమ్మే పరిస్థితి లేదని వారన్నారు.



తెలంగాణ రాష్ట్రంలో ఏ విద్యుత్ సబ్ స్టేషన్కు వెళ్లి రికార్డులు పరిశీలిస్తే రైతులకు ఎన్ని గంటలు కరెంటు ఇచ్చేది బహిర్గతమవుతుంది.ఎమ్మెల్యే మీరు పొలానికి పోకపోవచ్చు నిత్యం పొలంలో ఉండే రైతులకు 12 గంటల కరెంటు విషయం తెలుసు. రేవంత్ రెడ్డి మాటలను వక్రీకరిస్తూ చేస్తున్న ధర్నాలు రైతులను ప్రజలను మభ్య పెట్టడం కోసం మాత్రమేనని రైతులకు అర్థమవుతూనే ఉంది ఇంకా రైతుల మిమ్మల్ని నమ్మే పరిస్థితి లేదని వారన్నారు రైతులకు రుణమాఫీ చేయటంలో మీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని రైతుకు గిట్టుబాటు ధర కల్పించడంలో దళితులకు 3 ఎకరాల భూమి ఇవ్వకపోవటంలో మీ ప్రభుత్వం పూర్తిస్థాయిలో విఫలమైందని వారు ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళిత బందును ప్రకటించి ఆది అందించడంలో మీరు పూర్తిగా విఫలమయ్యారని వారన్నారు డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వడంలో కూడా పూర్తిగా విఫలమయ్యారు.10 సంవత్సరాలుగా పైన చూపించిన ఒక హామీని కూడా అమలు చేయకుండా రైతులనిప్రజల్ని మోసం చేస్తున్నారు. మీరు నిర్వహిస్తున్న ధర్నా పక్కన ధర్నా చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికుల కనపడలేదా? వాళ్ల బాధలు మీకు కనపడలేదా?పై పనులు ఏమీ చేయకుండా రైతు ప్రభుత్వం అని చెప్పుకోవడానికి మీరు ఆత్మ పరిశీలన చేసుకోవాలని వారన్నారు. గౌరవనీయులైన ఎమ్మెల్యే పైన తెలిపిన అంశాలపై మేము బహిరంగ చర్చకు మీరు ఎక్కడ చెప్పిన యూత్ కాంగ్రెస్ ద్వారా చర్చకు సిద్ధం అని తెలిపారు.

# అనాధ విద్యార్థులకు చేతన ఫౌండేషన్ చేయూత

## ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే సండ్ర, ఏమ్మెల్సీ తాత మధు

## అనాధ విద్యార్థులకు బుక్స్, బ్యాగు,స్టేషనరీ పంపిణీ



**తల్లాడ జులై 15 (విజయం న్యూస్)**

ఖమ్మం జిల్లా తల్లాడ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న తల్లి లేదా తండ్రి ఇద్దరు లేని అనాధ విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోట్ పుస్తకాలు, స్టేషనరీలను తల్లాడ మండల పరిధిలోని రైతు వేదిక ప్రాంగణంలో శనివారం సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య,ఖమ్మం శాసనమండలి సభ్యులు తాత మధుసూదన్ చేతుల మీదగా పంపిణీ చేశారు.చేతన ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రవాస భారతీయులు రవికుమార్ వెనిగళ్ళ రేణుక దంపతులు ,దాతల సహకారంతో తల్లాడ మండలం లోని సుమారు 150 మంది అనాధ,అర్ధ అనాధ విద్యార్థులకు బ్యాగులు నోట్ పుస్తకాలు అందించినందుకు వారికి తాత మధుసూదన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ..చేతన పౌండేషన్ కరోనా విపత్తు సమయంలో కూడా పేద విద్యార్థులకు ఆన్లైన్ బోధన కోసం లాప్టాప్స్, ప్రభుత్వ పాఠశాలలకు డిజిటల్ తరగతులు, మారుమూల గిరిజన ప్రాంతంలో ఉన్నటువంటి విద్యార్థులకు చేతన ఫౌండేషన్ ద్వారా సోలార్ లైట్స్ ,మహిళా సాధికారత లో భాగంగా కుట్టు మిషన్లు, గ్రైండర్లు పంపిణీ, అదేవిధంగా వీధి వ్యాపారులకు తోపుడు బండ్లు, సత్తుపల్లి నియోజకవర్గం లోని 200 మంది దివ్యాంగులుకు వీల్ చైర్స్ , ట్రై సైకిల్స్ చేతన ఫౌండేషన్ ద్వారా పంపిణి చేయడం అభినందనీయం అన్నారు.బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ వారి సహకారంతో మహిళలకు ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం నిర్వహించడం ఎంతో అభినందనీయమని ఎమ్మెల్యే అన్నారు. ప్రభుత్వ పాటశాల లోని తల్లి లేదా తండ్రి ఇద్దరు లేని పిల్లలకు చేతన ఫౌండేషన్ ద్వారా విద్యాపరంగా సహాయం చేయడం అభినందనీయం అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, బి. ఆర్.యస్ మండల అధ్యక్షులు రెడ్డం వీరమోహన్ రెడ్డి, వైరా వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ దూపాటి భద్ర రాజు, ఎండిఓ రవీంద్ర రెడ్డి,మండల విద్యాశాఖ అధికారి దామోదర్ ప్రసాద్, పట్టణ అధ్యక్షులు జి. వి. ఆర్, ఉపసర్పంచ్ గుండ్ల. వెంకటి, వార్డు మెంబెర్ తేల్లూరి. రఘు, ఫౌండేషన్ బృందం, దొడ్డ సీతారామయ్య, మాదినేని నరసింహారావు, చంద్రకాని నవీన్, షేక్ రషీద్, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# సాయమ్మకు నివాళులు

**ఏన్కూరు జులై 15 (విజయం న్యూస్)**

మండల పరిధిలోని నూకలంపాడు గ్రామానికి చెందిన పాసంగులపాటి సాయమ్మకు వైరా నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు బానోత్ విజయభాయి నివాళులు అర్పించారు. సాయమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ముక్తి వెంకటేశ్వర్లు, స్వర్ణ ప్రహ్లాద రావు, వాసిరెడ్డి నాగేశ్వరరావు, నల్లమల శివకుమార్, గిద్దగిరి సత్యనారాయణ,పాసంగులపాటి నరసింహారావు, బొంతు చంద్రం తదితరులు పాల్గొన్నారు





# జిల్లా కిసాన్ సెల్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా నాగేశ్వరరావు

## నియామకపత్రాన్ని అందించిన జిల్లా అధ్యక్షుడు దుర్గప్రసాద్

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**

జిల్లా కిసాన్ సెల్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా కొంటె ముక్కల నాగేశ్వరరావు నియామకం అయ్యారు. ఈ మేరకు శనివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్,నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్లు నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కష్ట పడ్డ ప్రతి కార్యకర్తను పార్టీ దృష్టిలో పెట్టుకుంటుంది అన్నారు. కిసాన్ సెల్ ఉపాధ్యక్షులుగా పార్టీ అభివృద్ధి కి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో 2 వ డివిజన్ కార్పొరేటర్ మలిదు వెంకటేశ్వర్లు, రాష్ట్ర మైనారిటీ సెల్ జనరల్ సెక్రటరీ బిహెచ్ రబ్బానీ, రఘునాథ పాలెం మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు రెంటాల ప్రసాద్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సయ్యద్ మహమూద్, వసీం, గాదరి బాబు, తదితరులు పాల్గొన్నారు



# పలువురు నాయకులతో మట్టా దయానంద్ సమావేశం

**తల్లాడ జులై 15 (విజయం న్యూస్)**

తల్లాడ మండల కేంద్రంలో శనివారం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ పలువురి నాయకులతో సమావేశం నిర్వహించారు. స్థానిక గొల్లగూడెం రోడ్ లోని రైస్ మిల్లులో పలువురు నాయకులతో రానున్న ఎన్నికలను ఉద్దేశించి నాయకులకు దిశా నిర్దేశం చేశారు. నిత్యం ప్రజలలో ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గగ్గుల రఘుపతి రెడ్డి ఇంటికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో వడ్డే రామారావు, దుండేటి వీరారెడ్డి, మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, సరికొండ అప్పలరాజు, వేమిశెట్టి నాగన్న, పొన్నం కృష్ణయ్య, ఉమ్మినేని ప్రసాద్, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల వంటావార్పు

**ఏన్కూరు జూలై 15 (విజయం న్యూస్)**



తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె పదో రోజుకు చేరింది. శనివారం పంచాయతీ కార్మికులు వంట వార్పు చేసి వినూత్నంగా సమ్మె చేశారు. ఈ సమ్మెకు సిపిఎం పార్టీ వైరా నియోజకవర్గ ఇన్చార్జి బానోత్ వీరభద్రం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు. సుప్రీంకోర్టు తీర్పు అనుగుణంగా సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి ఏర్పుల రాములు, ఎంపీటీసీ లక్ష్మా నాయక్, గ్రామపంచాయతీ కార్మిక సంఘ నాయకులు బూదురు గాంధీ, ఇల్లూరి బిక్షమయ్య, కురువెళ్ళ గోపయ్య, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సెల్ఫీ విత్ 'జలయజ్ఞం'

(మొదటిపేజీ తరువాయి..)

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన సాగునీటి ప్రాజెక్టులను సందర్శించే కార్యక్రమం చేపడతారని గాంధీభవన్ వర్గాల సమాచారం. ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలోని ఇందిరాసాగర్ ప్రాజెక్టు నుంచి ప్రారంభమయ్యే ఈ యాత్ర గోదావరి పరీవాహక ప్రాంతంలోని ప్రాజెక్టుల మీదుగా కృష్ణా నది మీద ఉన్న ప్రాజెక్టుల వరకు దాదాపు నెల రోజుల పాటు జరగనుంది. ఈనెల 25 తర్వాత భట్టి ఈ యాత్రకు శ్రీకారం చుట్టనున్నట్టు తెలుస్తోంది.

### క్షేత్రస్థాయిలో వాస్తవాల కోసమే..

ఈ ప్రాజెక్టుల సందర్శన కార్యక్రమం ద్వారా కాంగ్రెస్ పార్టీ హయాంలో చేపట్టి పూర్తి చేసిన ప్రాజెక్టులు, కాంగ్రెస్ హయాంలో ప్రారంభమైనా తెలంగాణ ఏర్పాటయిన తర్వాత బీఆర్ఎస్ హయాంలో నిర్లక్ష్యానికి గురైన ప్రాజెక్టుల వద్దకు భట్టి వెళ్లనున్నారు. సదరు ప్రాజెక్టును ఎప్పుడు ప్రారంభించారు? ఎంత ఖర్చుతో పూర్తి చేశారు? ఎన్ని ఎకరాల ఆయకట్టు లభించింది? ఎంత మంది రైతులకు లబ్ధి చేకూరింది? అనే అంశాలను ప్రజలకు వివరించనున్నారు. స్థానిక నేతలతో కలిసి ప్రాజెక్టుల వద్దకు వెళ్లి సెల్ఫీలు దిగనున్నారు. ఇదే సమయంలో రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్న తొమ్మిదేళ్లలో కాంగ్రెస్ చేపట్టిన ప్రాజెక్టుల పట్ల వహించిన నిర్లక్ష్యాన్ని ఎత్తిచూపడంతో పాటు వాస్త వంగా బీఆర్ఎస్ హయాంలో వచ్చిన కొత్త ఆయ కట్టు లెక్కను నిగ్గు తేల్చడమే ఎజెండాగా ఈ కార్య క్రమం చేపడుతున్నట్టు గాంధీభవన్ వర్గాలు తెలి పాయి. కాగా తన పాదయాత్ర విశేషాలను, అనుభ వాలను వివరించేందుకు గాను శనివారం భట్టి గాంధీభవన్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. పాదయాత్రలో తనకు ఎదురైన అనుభవాలను, రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించనున్నట్టు భట్టి వెల్లడించారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై బీఆర్ఎస్ దాడులను తిప్పికొట్టాలి

(మొదటిపేజీ తరువాయి..)

ఎన్నిసార్లు చెప్పినప్పటికి పోలీసులు పట్టించుకోవడం లేదని, అధికారపార్టీ నాయకులకు పోలీసులు కొమ్ముకాస్తున్నారని, వాళ్లు చెప్పిందల్లా చేస్తున్నారని, కాంగ్రెస్ కార్యకర్తలను బెదిరింపులకు దిగుతున్నారని ఆరోపించారు. అనంతరం భట్టి విక్రమార్క మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై దాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని త్వరలో డీజీపీని కలిసి,వివరిస్తానని, దాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించే వరకు పోరాడుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్ది వీరారెడ్డి, బచ్చలకూర నాగరాజు, జెర్రిపోతుల అంజని, ఉన్నం రాజశేఖర్,పోట్ల కిరణ్, ఎన్ఎస్యుఐ జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు మోహన్, తదితరులు పాల్గొన్నారు..



# పేదలకు మేలు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

## సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన తాతామధు

(ఖమ్మం-విజయం న్యూస్)

అనారోగ్య సమస్యతో చికిత్స పొందిన వివిధ లబ్ధిదారులకు రూ.18,53,700 విలువచేసే సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్సీ తాత మధుసూదన్ పంపిణిచేశారు. ఖమ్మం నగరంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులతో సమావేశమైయ్యారు.ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో జిల్లా ప్రజలకు లక్షలాది రూపాయలు సీఎం సహాయ నిధి ద్వారా అందించడం గర్వంగా ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రతి పేదవాడికి సీఎం సహాయ నిధి చేయూతనిస్తుందని తెలిపారు. గత పాలకుల హయంలో పదివేల రూపాయలు అందించడమే గగనంగా ఉండేదని, కానీ స్వయం రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ ఉదారత భావంతో ప్రతి నియోజకవర్గంలో వివిధ అనారోగ్య సమస్యలతో చికిత్సలు పొందిన వందలాది నిరుపేద అభాగ్యులకు ప్రవేటు ఆసుపత్రులలో ఖర్చు చేసిన మొత్తంలో కొంత మొత్తంలో పేదలకు చేయూతగా అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేవలం కేసీఆర్ నని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా శాసనమండలి సభ్యుడిగా వందలాది నిరుపేదలకు ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో లక్షలాది రూపాయలు సీఎం సహాయ నిధి ద్వారా అందించడం గర్వంగా ఉందని తాతా మధుసూదన్ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చింతనిప్పు కృష్ణ చైతన్య, మాజీ ఆత్మ చైర్మన్ వైరా ముత్యాల సత్యనారాయణ, ముదిగొండ మండల పార్టీ అధ్యక్షులు లక్ష్మారెడ్డి, కారేపల్లి మండల పార్టీ అధ్యక్షులు ఉమ శంకర్, వైరా నియోజకవర్గ నాయకులు పసుపులేటి మోహన్ రావు, కట్టా కృష్ణార్జున రావు, పోట్ల శ్రీను, పోగుల శ్రీను, దేరంగుల బ్రహ్మం, చెరుకుమల్లి రవి, దుగ్గినేని శ్రీనివాస్, ముదిగొండ మండల నాయకులు మీగడ శ్రీనివాస్, బంక మల్లయ్య, పాలేరు నియోజకవర్గ నాయకులు కొప్పుల ఆంజనేయులు, మద్దెల విజయ్, చామకురి రాజు, ఇతర నాయకులు బత్తుల వీరా రెడ్డి, సామినేని అప్పారావు, మరియు తదితరులు పాల్గొన్నారు.

# తాజ్ మహల్ సందర్శన

## విజయవంతంగా కొనసాగుతున్న ప్రజా ప్రతినిధుల విజ్ఞాన స్టడీ టూర్

**న్యూఢిల్లీ / ఖమ్మం, జూలై 15 (విజయం న్యూస్):**

బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు నిర్దేశకత్వం...నేతృత్వంలో నామ ఆహ్వానం మేరకు విజ్ఞాన యాత్రలో భాగంగా న్యూఢిల్లి వెళ్లిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజా ప్రతినిధుల విజ్ఞాన యాత్ర విజయవంతంగా కొనసాగుతోంది. శనివారం వివిధ చారిత్రక ప్రదేశాలను తిలకించారు. ఈ సందర్భంగా తాజ్ మహల్, రెడ్ పోర్ట్ తదితర చారిత్రక కట్టడాలను సందర్శించి, విజ్ఞాన విషయాలను తెలుసుకున్నారు. ఆదివారం మరికొన్ని చారిత్రక ప్రదేశాలను సందర్శిస్తారని ఎంపీ క్యాంప్ కార్యాలయం తెలిపింది. ఈ విజ్ఞాన యాత్రలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు (పాల్వంచ), సొసైటీ అధ్యక్షులు మండే వీర హన్మంతరావు,



అన్నపురెడ్డిపల్లి అశ్వారావుపేట, దమ్మపేట, పాల్వంచ, చంద్రుగొండ, లక్ష్మీదేవిపల్లి, ములకలపల్లి మండలాల పార్టీ అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్ రావు, బండి పుల్లారావు, దొడ్డాకుల రాజేశ్వరరావు, పూసల విశ్వనాథం,మల్లెల శ్రీరామ్మూర్తి, మంతపురి రాజుగౌడ్, దారా వెంకటేశ్వరరావు, కొట్టి వెంకటేశ్వరరావు, మోరంపూడి అప్పారావు, జెట్పీటీసీలు పైడి వెంకటేశ్వరరావు( దమ్మపేట), బరపాటి వాసుదేవరావు (పాల్వంచ), భరత లాలమ్మ, భరత రాంబాబు, భరత లాస్యశ్రీ (అన్నపురెడ్డిపల్లి), జెట్పీ కో ఆప్షన్ సయ్యద్ రసూల్, ఎంపీపీ లు జల్లేపల్లి శ్రీరామ్మూర్తి(అశ్వారావుపేట), మేడి సరస్వతి ( పాల్వంచ), మట్ల నాగమణి( ములకలపల్లి, భూక్యా సోన (లక్ష్మీదేవిపల్లి ), భూక్యా బాలాజీ, పాయం లలిత, సున్నం ప్రసాద్ (అన్నపురెడ్డిపల్లి), సోయం ప్రసాద్ (దమ్మపేట), కొత్తగూడెంకు చెందిన పాటిబండ్ల వీరవర ప్రసాద్ విజ్ఞాన యాత్రలో ఉన్నారు.

# పొంగులేటికి పదవియోగంపై సర్వత్రా హర్షం

## క్యాంపు కార్యాలయంలో బాణసంచా పేల్చి సంబురాలు

(ఖమ్మం-విజయంన్యూస్):

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి కి ఆ పార్టీలో సముచిత స్థానం కల్పిస్తూ టీపీసీసీ కో ఛైర్మన్ గా పదవి బాధ్యతలు కట్టబెట్టడం పట్ల కాంగ్రెస్ శ్రేణుల్లో సర్వత్రా హర్షం వ్యక్తం అవుతుంది. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం పొంగులేటి క్యాంపు కార్యాలయంలో వివిధ ప్రాంతాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి జై కాంగ్రెస్ జై పొంగులేటి నినాదాలు చేస్తూ బాణసంచాలను పేల్చారు. ఈ సందర్భంగా పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంఛార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి కేక్ కట్ చేసి సంబురాలను ప్రారంభించారు.

### నేలకొండపల్లిలో సంబరాలు

మాజీ పార్లమెంటు సభ్యులు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, రాష్ట్ర కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పదవి వచ్చిన సందర్భంగా నేలకొండపల్లి మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో నేలకొండపల్లి సెంటర్లో స్వీట్స్ పంచి టపాసులు కాల్చి సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల కాంగ్రెస్ నాయకులు, నేలకొండపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ రాయపూడి నవీన్, నేలకొండపల్లి మాజీ సర్పంచ్ మామిడి వెంకన్న, నేలకొండపల్లి మహిళా కాంగ్రెస్ నాయకురాలు చెరువు స్వర్ణ ,మాజీ ఎంపీటీసీ చిలకల, సీతారామమ్మ , జిల్లా మైనార్టీ సెల్ కాంగ్రెస్ నాయకులు షేక్ హుస్సేన్, నేలకొండపల్లి ఉపసర్పంచ్ లక్కం ఏడుకొండలు, ఆరెగూడెం సర్పంచ్ దొనకొండ రామకృష్ణ, జిల్లా ఎస్సీ సెల్ మాజీ ఉపాధ్యక్షులు, కుక్కల హనుమంతరావు, కుక్కల ఆదామ్,



మండల కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు గుడిబోయిన వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ మక్తల రామకృష్ణ, వంగవీటి రవికుమార్,జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు బోయిన వేణు, వాకా శ్రీనాథ్, పాకనాటి కన్నారెడ్డి, చింతపల్లి మట్టయ్య, ఎంబ్రాతి, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, యాతాకుల, శ్రీనాథ్, బండి రామారావు, దుంపల సుధాకర్, మండల ఎస్సీ సెల్ నాయకులు సూరేపల్లి రవి, నందిగామ సత్యం, కలకుట్ల ఆదాం, సూరేపెల్లి ప్రేమ్ కుమార్, లింగం వేణుగోపాల్, బోయిన నవీన్, మన్నె శ్రీనివాసరావు, ఇంకా తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# యడ్లపల్లి సంతోష్‌ను సన్మానించిన జాతీయ యువజన కాంగ్రెస్ ఇంచార్జ్ కృష్ణ



(ఖమ్మం-విజయంన్యూస్)

గాంధీభవన్ లో జరిగిన యూత్ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో యూత్ జోడో బూత్ జోడో కార్యక్రమం, క్విజ్ కాంపిటీషన్, డోర్ టూ డోర్ క్యాంపెనింగ్ కార్యక్రమాలు ఖమ్మం జిల్లాలో విజయవంతంగా నిర్వహిస్తున్న సందర్భంగా జిల్లా అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్ ని శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఖమ్మం పార్లమెంట్ పరిధిలో ఉన్న 7 అసెంబ్లీల పరిధిలో డోర్ టు డోర్ క్యాంపెనింగ్ విజయవంతం చేయాలని కృష్ణ అల్లవారు కోరారు. ఈ కార్యక్రమంలో పాలేరు అసెంబ్లీ అధ్యక్షులు బొల్లం మహేష్, మధిర అధ్యక్షులు తూమాటి నవీన్ రెడ్డి, కొత్తగూడెం అసెంబ్లీ అధ్యక్షులు రాజశేఖర్, ఖమ్మం అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కొండూరి హృదయ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.